నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




# దశమార్చిన దళితబంధు

- దళితుల కుటుంబాల్లో వెలుగులు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో విజయవంతంగా పథకం అమలు
- సక్సెస్‌ఫుల్‌గా యూనిట్లు రన్ చేస్తున్న లబ్ధిదారులు
- ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న దళిత కుటుంబాలు
- తాము ఉపాధి పొందుతూ.. మరో పది మందికి ఉపాధి కల్పన
- నాటి దళిత చైతన్యజ్యోతి.. నేటి దళితబంధు
- మారుతున్న దళితుల తలరాతలు

**పేదరికంలో మగ్గిన దళితుల జీవన విధానాన్ని దళితబంధు** పథకం మార్చేస్తున్నది. అరిగోస పడినచోటే ఆత్మగౌరవంతో జీవించేలా తోడ్పాటును అందిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి అందిస్తున్న రూ.పది లక్షలతో యూనిట్లు ఏర్పాటు చేసుకుని జీవితానికి బాటలు వేసుకుంటున్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో లబ్ధిదారులు తమ కాళ్ల మీద తాము నిలబడి..మరో పది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మరోవైపు లబ్ధిదారుల నుంచి రూ. 10 వేలు సేకరించి, మరో రూ 10 వేలు ప్రభుత్వం జమచేసి దళిత రక్షణనిధిని ఏర్పాటు చేసి ఆ కుటుంబాలకు ధీమాను కల్పిస్తున్నది. తొలి విడతలో ఉమ్మడి మెదక్ జిల్లాలో 1194 కుటుంబాలకు రూ.115.40 కోట్లు అందించింది.వారంతా ఇష్టమైన యూనిట్లు ఎంచుకుని విజయవంతంగా నడుపుకొంటున్నారు. నిన్నమొన్నటి వరకు కూలీలుగా ఉన్న దళితులు ఓనర్లుగా మారి మెరుగైన జీవితం గడుపుతున్నారు. మూడు పూటలా తిండికి కష్టమైన తమ జీవితాలు సరికొత్త ఆదాయ మార్గాలతో మలుపు తిరిగాయని దళిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. -సిద్దిపేట, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)


మధ్య పేజీల్లో..







సిద్దిపేటలోని 15వవార్డులో సెంట్రింగ్ దుకాణం వద్ద సుండు స్వామి

# ఎన్నికలు ఏవైనా గెలుపు బీఆర్ఎస్‌దే

- మళ్లీ మనదే 'కారు'..'సర్కారు'
- పొరపాటున కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే బతుకులు ఆగమైతయి
- ఆ పార్టీలది ఢిల్లీలో ఒక మాట...గల్లీలో మరోమాట
- కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజార్టీతో గెలిపించండి
- మరోసారి ఆశీర్వదిస్తే...మరింత అభివృద్ధి చేస్తా..
- 'హుస్నాబాద్'ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా...
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- అక్కన్నపేట మండలంలో ముమ్మర ప్రచారం


3




అక్కన్నపేట మండలం నందారంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

**ఎన్నికలు ఏవైనా గెలుపు బీఆర్ఎస్‌దేనని** హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. అక్కన్నపేట మండలంలోని నందారం, కపూర్‌నాయక్‌తండా, తురుకవానికుంట, పోతారం(జే), ధర్మారం, మసిరెడ్డితండా, మల్‌చెర్వుతండా, రేగొండ, గోవర్ధనగిరి, బొడిగపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పొరపాటున కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే మన బతుకులు ఆగమవుతాయన్నారు. ఆ పార్టీ నాయకులు ఢిల్లీలో ఒక మాట, గల్లీలో మరోమాట మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తారని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే హుస్నాబాద్ ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి పనులు మన కండ్ల ముందు కనిపిస్తున్నట్లు చెప్పారు.

- అక్కన్నపేట, నవంబర్ 1

# అక్కున చేర్చుకోండి.. మీ రుణం తీర్చుకుంటా

- మీప్రాంత బిడ్డను..ఆదరించి గెలిపించండి
- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం
- జనగామ వార్డుల్లో ప్రతి గుమ్మం తడుతూ జనంతో మమేకం
- బజ్జీలు వేస్తూ కార్యకర్తలను ఉత్తేజ పర్చిన పల్లా
- మంగళ హారతులతో బొట్టుపెట్టి మహిళల దీవెన
- బీఆర్ఎస్ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం

జనగామ పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి


7




# నిందితుడికి జ్యుడీషియల్ రిమాండ్

- ఎంపీపై హత్యాయత్నం చేసినట్లు ఒప్పుకున్న నిందితుడు
- అందరిదృష్టి తనపై పడాలనే నేరం చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారణ
- తదుపరి విచారణ కొనసాగుతుంది..
- సోషల్ మీడియాలో తప్పడు వార్తలు పెడితే కేసులు నమోదు చేస్తాం.
- మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు..
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ఏర్పాట్లు
- మీడియా సమావేశంలో సిద్దిపేట సీపీ శ్వేత


8




వివరాలు వెల్లడిస్తున్న సీపీ శ్వేత

# యోగాతో మానసిక ప్రశాంతత

- చదువులో రాణించడానికి యోగా సాధన చక్కటి మార్గం
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి
- సిద్దిపేటలో ముగిసిన రాష్ట్రస్థాయి యోగా పోటీలు


2